ABN ఆంధ్రజ్యోతి

# దువ్వుపేటలో నేత్రవైద్య శిబిరం

డెంకాడ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): దువ్వుపేటలో శనివారం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.లెండికళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. 200 మంది రోగులకు నేత్ర తనిఖీలు చేశారు. 50 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో డాక్టర్ రవితేజ, అధ్యాపకులుఅజీజ్,వలంటీర్లు యశ్వంత్,తనుశ్రీ, నవ్య, దినేష్, దీక్షిత, జనని, షాజిద్ పాల్గొన్నారు.

09/11/2025 | Vizianagaram District | Page : 8
Source : https://epaper.andhrajyothy.com

ఆంధ్రప్రభ

# లెండి ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం

డెంకాడ, నవంబర్ 8(ఆంధ్రప్రభ ):లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నేషనల్ సర్వీస్ స్కీమ్ యూనిట్ సేవా కార్యక్రమాలలో భాగంగా శనివారం ఉచిత నేత్ర పరీక్షా శిబిరాన్ని దువ్వపేట నిర్వహించింది. ఈ శిబిరం, శంకర్ ఫౌండేషన్ నేత్ర ఆసుపత్రితో కలిసి, దువ్వపేట ఎం.పి.పి. పాఠశాలలో ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా గ్రామస్థులు, ముఖ్యంగా వృద్ధులు, దృష్టి లోపాలు, ముత్యబిందు, గ్లాకోమా వంటి సమస్యలపై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శంకర్ ఫౌండేషన్ నిపుణుల వైద్య బృందం, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల సహకారంతో రిజిస్ట్రేషన్, వైద్య పరీక్షలు , స్థానికులకు అవగాహన కల్పించడంలో సమర్థవంతంగా సేవలందించింది.చిన్న చిన్న దృష్టి సమస్యలతో ఉన్న వారికి శిబిరంలోనే ఉచిత మందులు అందించగా, తీవ్ర సమస్యలు ఉన్నవారిని మరింత వైద్య సహాయం కోసం సూచించారు. ముత్యబిందుతో బాధపడుతున్న 50 మందికి పైగా రోగులకు ఉచిత శస్త్రచికిత్సలు శంకర్ ఫౌండేషన్ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. శిబిరం అనంతరం అనుసరణ కోసం స్వచ్ఛంద సేవకులు ఆరోగ్య రికార్డులు నమోదు




చేశారు.ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రవీ తేజ మార్గదర్శకత్వంలో, అధ్యాపకులు అజీజ్ , విద్యార్థి వాలంటీర్లు యశ్వంత్, తనుశ్రీ, నవ్య, దినేష్, దీక్షిత, జనని, షాజిద్ తదితరులు సమర్థంగా నిర్వహించారు.



ఈనాడు
epaper.eenadu.net

# దువ్వపేటలో ఉచిత నేత్ర వైద్యశిబిరం



రోగిని పరీక్షిస్తున్న వైద్యురాలు

డెంకాడ, న్యూస్‌టుడే: మండలంలోని జొన్నాడ పంచాయతీ దువ్వపేటలో లెండి ఇంజినీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా శనివారం విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. 200 మందికి పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. ఎన్.ఎస్.ఎస్ పీవో డాక్టర్ రవితేజ, అధ్యాపకులు అజీజ్, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి

# నేత్ర వైద్య తనిఖీలు



కళ్లను పరీక్షిస్తున్న వైద్యురాలు

**డెంకాడ:** మండలంలోని దువ్వుపేటలో లెండి ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ వారు సంయుక్తంగా ఉచిత నేత్ర వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. వివిధ కంటి సమస్యలతో శిబిరానికి హాజరైన 200 మంది కళ్లను వైద్య సిబ్బంది తనిఖీ చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం కళ్ల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవితేజ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

09/11/2025 | Mana Vizianagaram | Page : 9
Source : https://epaper.sakshi.com/

విశాలాంధ్ర

# లెండి కళాశాలలోఉచిత నేత్ర పరీక్షా శిబిరం

విశాలాంధ్ర-డెంకాడ: మండల కేంద్రంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్ ఎస్ యూనిట్ సేవా కార్యక్రమాలలో భాగంగా ఉచిత నేత్ర పరీక్షా శిబిరాన్ని దువ్వపేట ప్రత్యేక సేవ శిబిరం లో భాగంగా నిర్వహించింది. ఈ శిబిరం, విశాఖపట్నంలోని శంకర్ ఫౌండేషన్ నేత్ర ఆసుపత్రితో కలిసి, దువ్వపేట ఎం.పి.పి. పాఠశాలలో ఏర్పాటు చేయబడింది.? ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా గ్రామస్థులు, ముఖ్యంగా వృద్ధులు, దృష్టి లోపాలు, ముత్యబిందు, గ్లాకోమా వంటి సమస్యలపై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శంకర్ ఫౌండేషన్ నిపుణుల వైద్య బృందం, ఎన్ఎస్సెస్ వాలంటీర్ల సహకారంతో రిజిస్ట్రేషన్, వైద్య పరీక్షలు మరియు స్థానికులకు అవగాహన కల్పించడంలో సమర్థవంతంగా సేవలందించింది.? చిన్న చిన్న దృష్టి సమస్యలతో ఉన్న వారికి శిబిరంలోనే ఉచిత మందులు అందించగా, తీవ్ర సమస్యలు ఉన్నవారిని మరింత వైద్య సహాయం కోసం సూచించారు. ముత్యబిందుతో బాధపడుతున్న 50 మందికి పైగా రోగులకు ఉచిత శస్త్రచికిత్సలు శంకర్ ఫౌండేషన్ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. శిబిరం అనంతరం అనుసరణ కోసం స్వచ్ఛంద సేవకులు ఆరోగ్య రికార్డులు నమోదు చేశారు.? ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రవీ తేజ మార్గదర్శకత్వంలో, అధ్యాపకులు అజీజ్ మరియు విద్యార్థి వాలంటీర్లు యశ్వంత్, తనుశ్రీ, నవ్య, దినేష్, దీక్షిత, జనని, షాజిద్ తదితరులు నిర్వహించారు.




Date: 09/11/2025, Edition: 100(Vizianagaram), Page: 2
Source : https://epaper.visalaandhra.com/